# BIMSTEC విదేశాంగ మంత్రుల సమావేశములో పాల్గొనటానికి నేపాల్ వెళ్ళిన విదేశీ వ్యవహారాల మంత్రి

ఆగష్టు 10, 2017

10-11 ఆగష్టు, 2017 లలో జరుగుతున్న BIMSTEC విదేశీ వ్యహారాల మంత్రుల సమావేశం లో పాల్గొనటానికి విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ నేపాల్ కు 2-రోజుల పర్యటన పై వెళ్లారు. నేపాల్ కు ఇది EAM వారి ఆరవ పర్యటన మరియు జూన్ 2017 లో కొత్త ప్రభుత్వం పదవి బాధ్యతలు చేపట్టిన మొదటి ఉన్నత స్థాయి పర్యటన.

తన పర్యటన లోని మొదటి రోజున, EAM గౌరవనీయులైన రాష్ట్రపతి బిద్య దేవి భండారీ ని మరియు ప్రధాన మంత్రి షేర్ బహదూర్ దుబా ను మర్యాద పూర్వకంగా కలిసారు. రెండు దేశాల మధ్య వున్న తరతరాల బంధాలను మరింత ధృఢపరచిన ఈ సంవత్సరం మొదట్లో గౌరవనీయులైన రాష్ట్రపతి భారత్ కు చేసిన విజయవంతమైన పర్యటనను ఆమె గుర్తు చేసుకున్నారు. రెండు దేశాల మధ్య సాంస్కృతిక బంధాలను మరియు ఇరు ప్రజల సంబంధాలను పెంచే మార్గాలను రెండు పక్షాలు చర్చించాయి.

PM దుబా తో తన సమావేశములో, రెండు దేశాల మధ్య తరచుగా మరియు లోతైన విధంగా జరుగుతున్న ఉన్నత స్థాయి రాకపోకలు మన బంధం యొక్క ధృఢ పడటాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. భారత్ కు PM దుబా చేసే అధికార పర్యటన కొరకు భారత ప్రభుత్వం ఎదురు చూస్తుందని EAM అన్నారు. నవీకరించబడిన నేపాల్ జాతీయ ప్రాధాన్యతలను ప్రతిబింబించే పెంచబడిన ద్వైపాక్షిక ఎజెండా ను ఇరు పక్షాలు చర్చించాయి. పునర్నిర్మాణ కార్యక్రమాలలో పురోగతి మరియు జల విద్యుత్తు రంగములో సహకారం కూడా

చర్చలోకి వచ్చాయి. మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ మరియు ఎనర్జి రంగాలలో సహకారానికి అనేక అవకాశాలు వున్నాయని రెండు పక్షాలు అంగీకరించాయి.

సాయంత్రం, BIMSTEC దేశాల నుండి వచ్చిన తన సహచరులతో పాటు EAM 15 వ BIMSTEC మంత్రుల సమావేశము ప్రారంభ సెషన్ లో హాజరయ్యారు. సెషన్ అంతములో అన్ని డెలిగేషన్ల నేతలు PM దుబా ను సంయుక్తంగా కలిసారు.

న్యూ ఢిల్లీ
ఆగస్టు 10, 2017